**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/109/2018. తేది:17-07-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

వరిలో మిషన్లతో నాట్లు వేసే పద్ధతిని రైతులలో ప్రాచుర్యం కల్పించే లక్ష్యంతో మంగళ వారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వరి పరిశో ధనా విభాగం, రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఫీల్డు డిమాన్‌స్ట్రేషన్‌ను నిర్వహించింది. వరినాట్లు వేసే యంత్రాలను ఇక్కడ వివిధ కంపెనీలు ప్రదర్శించాయి. ప్రత్యేకంగా పెంచిన నారుతో యంత్రాల ద్వారా నాట్లు వేసే పద్ధతులను, వరి పనితీరును ఈ సంద ర్భంగా అధ్యాయనం చేశారు. కూళీల కొతర కారణంగా వరిలో యాంత్రీకరణను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో వ్యవసాయశాఖ వివిధ కంపెనీలు తయారుచేసిన వరినాట్లు వేసే యంత్రాల పనితీ రును నిపుణుల కమిటీతో పరిశీలన జరిపిస్తోంది. కూళీలతో నాట్లు వేయడానికి అయ్యే ఖర్చును, యంత్రాలతో నాట్లు వేయడానికి అయ్యే ఖర్చులను ప్రత్యేకంగా పరిశీలించారు. యంత్రాలతో నాట్లు వేయడం వల్ల సమయం ఆదాకావడం, సకాలంలో నాట్లు వేయడం, ఖర్చులు తగ్గించడం సాధ్యమవుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. విత్తనాలు కూడా తక్కువ అవసరం అవుతుందని భావిస్తున్నారు. వరిలో పంటకోసే యంత్రాలు రైతులలో ప్రాచుర్యం పొందడంవల్ల నాట్లు వేయడం, కలుపు తీయడంలోనూ యంత్రాలను ప్రవేశపె ట్టాలన్న లక్ష్యంతో ఈ ప్రదర్శన ఏర్పాటుచేశారు. రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ రిసర్చ్ ఇన్‌స్టి ట్యూట్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో రిజిస్ట్రార్ డా॥సుధీర్‌కుమార్, పరిశోధనా సంచాలకులు డా॥ఆర్.జగదీశ్వర్, విస్తరణ సంచాలకులు డా॥డి.రాజిరెడ్డితోపాటు వరి విభాగం శాస్త్రవేత్తలు పాల్గొని యంత్రాల పనితీరును పరిశీలించారు. అలాగే విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాల ఏడిఆర్‌లు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

పౌరసంబంధాల అధికారి